# దడిగా డువా నగిడిఅ

బాబ్జీ

"తాజ్‌మహల్‌ను ఎవరు కట్టించారు?"
"అశోకుడు."
"మన రాష్ట్రపతి ఎవరు?"
"సంజయ్‌గాంధీ."
"చార్మినార్ ఎక్కడుంది?"
"లండన్‌లో."
"సర్వేపల్లి రాధాక్రిష్ణ ఎవరు?"
"క్రికెట్ ప్లేయరనుకుంటా?"
"మన జాతీయగీతాన్ని ఎవరు రాశారు?"
"కాళిదాసు."
"పన్నెండు పన్నెండ్లెంత?"
"నూటముప్పైరెండు."
"మనకు స్వాతంత్ర్యం ఎప్పుడొచ్చింది?"
"పందొమ్మిది వందల సత్తైలో."
"మన మొదటి ప్రధాని ఎవరు?"
"గాంధీజీ."
"దిగోగార్షియా ఎక్కడుంది?"
"లింగంబోయినచర్ల దగ్గర."

"కిరణజన్య సంయోగక్రియ అంటే ఏమిటి?"
"సూర్యరశ్మితో పప్పు వండుకోవడం."
"సైకాలజీ స్పెల్లింగ్ తెలుసా?"
"ఎస్ ఐ కె ఏ ఎల్ ఏ జి ఐ."
"షేక్స్పియర్ నాటకం పేరొకటి చెప్పు."
"వార్ అండ్ పీస్."
"బాబీలో హీరోయిన్ ఎవరు?"
"జయమాలిని."
"ఇందిరాగాంధీ ఎవరు?"
"గాంధీ తాత మనవడు."
"నీకు కపిల్‌దేవ్ తెలుసా?"
"హిందీ సినిమా హీరో అనుకొంటా?"
"మదర్ తెరెసా ఎవరు?"
"ఇంగ్లీష్ రచయిత."
"నీలాంటి వాడికి ఉద్యోగమిస్తే దేశం బాగుపడినట్టే."
"అన్నీ కరెక్టుగా చెప్పి చంకలు కొట్టుకొన్నప్పుడు ఉద్యోగం ఇచ్చి చచ్చారుగనకనా?"
" ? ? ? "

జ్యోతి.




ఇదే మీకు ఆహ్వానం!

కృష్ణవేణికి నివాళులర్పించండి!

## కృష్ణా పుష్కరాలు

విజయవాడ - అమరావతిలలో

1980 సెప్టెంబరు 26 నుండి అక్టోబరు 7 వరకు

*

యాత్రికుల సౌకర్యాల వివరాల నిమిత్తం
ఇందుకోసం ఏర్పాటు చేసిన అనేక ప్రత్యేక కేంద్రాలలో
సంప్రదించండి :

× ఆహారం, వసతి
× రవాణా
× స్నానఘట్టాల ప్రదేశం
× వైద్య చికిత్స
× మతపరమైన ఉత్సవాలు
× పోలీసు స్టేషనులు
× పి. డబ్ల్యు. డి. మైదానంలో ప్రదర్శనలు
× జింఖానా మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

వసతి : పాఠశాలలు, ధర్మశాలలు మొదలైనవి
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన కేంద్రాల నుండి ప్రత్యేక రైళ్ళు,
బస్సులు ఏర్పాటు చేశారు,
పుష్కరాలను సందర్శించడానికి ముందు
కలరా నిరోధక ఇంజక్షనులు తీసుకోండి.

కృష్ణాపుష్కరాలు 12 సంవత్సరాలకు ఒక్కసారి వస్తాయి.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ : ఆంధ్రప్రదేశ్